


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 21 మే 2025

పేజీలు - 08


గండి క్షేత్రంలో ఘనంగా ప్రారంభమైన...
## హనుమజ్జయంతి ఉత్సవాలు



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో 19వ తేది నుంచి హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. ఈ ఉత్సవాలు 19వ తేది నుండి 22వ తేది వరకు నిర్వహించబడుతాయన్నారు.ఇందులో భాగంగా రెండవ రోజు వేద పారాయణం, యాగశాల ప్రవేశం, ద్వారా తోరణం,అగ్ని ప్రతిష్ఠ, హెూమం,మూలమంత్ర హవనం, సోమకుంభ ఆవాహన,స్నపన తిరుమంజనం,లఘు పూర్ణాహుతి, గోష్టి,మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. హనుమజ్జయంతి ఉత్సవాలు తిరుమలకు చెందిన పాం చారాత్రాగమ పండితులు బీవీ రామానుజాచార్యులు వారి శిష్య బృందంచే వేద మంత్రోచ్చారణతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు ..మిగతా 6పేజీలో

## మహా స్పీడ్!



## మహానాడు నిర్వహణకు 19 కమిటీల నియామకం

- మంత్రి నారాలోకేష్ సారథ్యంలో సమన్వయ కమిటీ
- వసతుల కమిటీలో జిల్లా నేతలకు స్థానం
- యనమల కన్వీనర్‌గా తీర్మానాల కమిటీ
- కడపలో మకాం వేయనున్న సీనియర్ నేతలు



కడప బ్యూరో - మేజర్‌న్యూస్

మహానాడు నిర్వహణపై తెలుగుదేశం పార్టీ దూకుడు పెంచింది. గతంలో ఎన్నడూ నిర్వహించని విధంగా కడప మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే కడపలో మంత్రుల బృందం పర్యటించి వెళ్ళింది. పనులు వేగంగా సాగుతున్నాయి. మహానాడు తన నియోజక వర్గం పరిధిలో జరుగుతుండటంతో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పనుల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. దగ్గరుండి భూమి చదును వేగంగా పూర్తి చేయించారు. విద్యుత్‌లైన్ల ఏర్పాటు వేగంగా సాగుతోంది. కీలకమైన సభా వేదిక నిర్మాణం మొదలైంది. తాజాగా మంగళవారం టీడీపీ అధిష్టానం మహానాడు పనుల పర్యవేక్షణకు 19 ప్రత్యేక కమిటీలను నియమించింది. పార్టీ జాతీయ, రాష్ట్ర, స్థానిక నేతలతో కలిపి కమిటీలు నియామకం జరిగింది. ఇందులో మహానాడు ఆహ్వాన కమిటీ మొదలు.. సమన్వయ, తీర్మాణాలు, వసతి ఏర్పాట్లు, సభా నిర్వహణ, భోజన ఏర్పాట్లు, మీడియా కమిటీ, ఆర్థిక వనరులు, సాంస్కృతిక, ప్రతినిధుల నమోదు వంటి కీలక కమిటీలు నియామిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ జాబితా విడుదల చేశారు. దీంతో ఈ కమిటీల్లో నియమితులైన నేతలంతా కడపకు చేరుకుని వారివారి విధుల్లో నిమగ్నం కానున్నారు.

43 ఏళ్ళ తెలుగుదేశం చరిత్రలో జరగని విధంగా కడప మహానాడు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. అందుకు తగ్గట్లే జిల్లాలోని కమలాపురం నియోజక వర్గం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం లోని 135 ఎకరాల్లో మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భూమి చదును, పార్కింగ్, విద్యుత్ వసతి వంటిపనులు పూర్తయ్యాయి. కీలకమైన వేదిక నిర్మాణ పనులు మొదలయ్యాయి. ఇప్పటికే పార్టీ మిగతా 2పేజీలో

## సర్వర్ తెచ్చిన..
## తంటాలు

- ఒక్కో దరఖాస్తుకు గంటకు పైనే సమయం
- లబోదిబోమంటున్న లబ్ధిదారులు
- సచివాలయలు చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు
- పనివేళాలు అయిన వస్తుందన్న వాపోతున్న ఉద్యోగులు



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎంతో ఆశతో రేషన్ కార్డు దరఖాస్తు కోసం వచ్చిన లబ్ధిదారులకు ఆశ నిరాశలుగా మిగులుతున్నాయి సర్వరు లేకపోవడంతో వేణు తిరగాల్సిన పరిస్థితి ఉందని లబ్ధిదారులు ఆపోతున్నారు. బియ్యం కార్డులకు దరఖాస్తు కోసం గ్రామ,వార్డు సచివాలయానికి వెళ్తే.. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్వర్ పనిచేయట్లేదనే సచివాల ఉద్యోగులు చెబుతున్నారని లబ్ధిదారులు అంటున్నారు. కొద్దిసేపు పనిచేసినా ఒక్కో దరఖాస్తు నింపడానికి గంట నుంచి గంటన్నర పడుతోంది. ఉదయం 10 గంటల ముందు.. సాయంత్రం 5 తర్వాతే సర్వర్ పనిచేస్తోంది. అప్పుడు ఉద్యోగులు ఉండరు. దీంతో కొన్నిచోట్ల వారిని బతిమాలుకుని దరఖాస్తులు చేసుకోవాల్సి వస్తోంది. మొబైల్ ద్వారా ఈకేవైసీ ..మిగతా 2పేజీలో

## మురుగు తొలగేల చర్యలు
## తీసుకోవాలి

కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రకాష్ నగర్‌లో బహుళ అంతస్తుల భవనాల వద్ద ప్రధాన మురుగు కాలువలో గుర్రపు డెక్క వల్ల నిలిచిన మురుగును ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి మంగళవారం పరిశీలించి, తక్షణం గుర్రపు డెక్కను తొలగించి, మురుగు తొలిగేలా చర్యలు ..మిగతా 2పేజీలో

# సర్వర్ తెచ్చిన.. తంటాలు

(మొదటి పేజీ తరువాయి)



చేయాలన్నా.. అదీ సరిగా పనిచేయడం లేదు. 10 రోజుల నుంచి సమస్య ఉన్నా పరిష్కారం మాత్రం చూపడం లేదంటున్నారు.

**వివాహ ధ్రువీకరణ కావాల్సిందే..**

పేదల్లో చాలామందికి వివాహ ధ్రువీకరణ పత్రాలుండవు. కానీ కొత్తగా పెళ్లయినవారు బియ్యం కార్డులో కుటుంబ సభ్యుడి పేరు చేర్చాలంటే.. వివాహ ధ్రువీకరణ కావాలంటున్నారు. దీంతో వారు కొత్తగా పెళ్లికార్డులు ప్రింటు చేయించుకుని, వాటిని పట్టుకుని సచివాలయాలకు పరుగులు తీస్తున్నారు. పెళ్లయిన 60 రోజుల్లోగా అయితే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. అంతకు మించితే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాలని అంటున్నారని వారు వాపోతున్నారు. చాలామందికి పెళ్లయి ఎన్నో ఏళ్లు అవుతోంది. చలానాకు రూ.500,కార్డు ప్రింటింగ్‌కు రూ.500, ఆపై ఖర్చులు రూ.3 వేల వరకు అవుతుందని చెబుతున్నారు . దీనికి తోడు విపరీతమైన జాప్యం అవుతోంది. ఈలోగా గడువు ముగుస్తుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఉండే కల్యాణ మిత్రలను వైకాపా హయాంలో తొలగించడంతో ఇక్కట్లు మొదలయ్యాయని వారు అంటున్నారు. వివాహ ధ్రువపత్రాలు అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే వివాహ నమోదు నంబరు, ఫొటో ఇస్తేనే దరఖాస్తు అప్‌లోడ్ అవుతోంది.కార్డులు విభజించుకోవాలంటే.. హౌస్ హోల్డ్ నంబరు అడుగుతోంది. కొత్తగా ఇంటి నంబర్లు ఇవ్వకపోవడంతో చాలామంది నమోదు చేయలేకపోతున్నారు.

# మురుగు తొలగేల చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, మురుగు కాలువల్లో అడ్డంకులను తొలగించాలన్నారు. కాలువల్లో చెత్త, చెదారాలు, ప్లాస్టిక్ బాటిల్లు వేయడం వల్ల మురుగు తొలగక, వర్షపు నీరు మురుగు కాలువల్లో చేరి, మురుగునీరు రోడ్లపై చేరడంతో ఆపరిశుభ్రత ఏర్పడుతుందని చెప్పారు. పరిసరాల సుబ్రత తోనే ఆరోగ్యం చేకూరుతుందన్నారు. వర్షాకాలానికి ముందే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడడమే లక్ష్యమన్నారు. ఈ పరిశీలనలో కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు కమిటీలలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద, ప్రవీణ్‌కుమార్‌కు చోటు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 27, 28, 29 తేదీలలో కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కమిటీ లలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి, మాజీ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డికి చోటు కల్పించారు. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కన్వీనర్ గా ఏర్పాటు చేసిన భోజన కమిటీ లో కో కన్వీనర్ గా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ని ఎంపిక చేశారు. అదే విధంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కన్వీనర్ గా ఏర్పాటు చేసిన వసతి కమిటీ లో సభ్యులు గా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ని, అదేవిధంగా ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు కన్వీనర్ గా ఏర్పాటు చేసిన వాహన పార్కింగ్ కమిటీ లో సభ్యులు గా ప్రొద్దుటూరు టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ని సభ్యులు గా ఎన్నిక చేశారు.

# మహా స్పీడు!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రెండు దఫాలుగా పర్యటించి పనుల్లో వేగం పెంచేందుకు పలు సూచనలు చేశారు. మంత్రుల బృందం కూడా జిల్లాలో పర్యటించి ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జోనల్ కోఆర్డినేటర్ బీద రవిచంద్ర, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డిలు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి సైతం ప్రత్యేక చొరవ తీసుకుని సభస్థలాన్ని పరిశీలిస్తున్నారు. కాగా మహానాడు గడువు సమీపిస్తుండటంతో పనుల్లో వేగం పెంచేందుకు అధిష్టానం ప్రత్యేక చర్యలు తీసుకొంటోంది. ఇందులో భాగంగా మహానాడు రాష్ట్ర కమిటీలను అధిష్టానం ప్రకటించింది. 19 కమిటీలను నియమిస్తూ ప్రతి కమిటీకి సీనియర్ నేతలను కన్వీనర్‌గా నియమిస్తూ జాతీయ, రాష్ట్ర, స్థానిక నేతలను అందులో సభ్యులుగా నియమించింది. ఈ కమిటీలన్ని నేటి నుంచి తమ బాధ్యతల నిర్వహణలో తలమునకలు కానున్నాయి. ప్రధానంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు (తెలంగాణ) కన్వీనర్లుగా మహానాడు ఆహ్వాన కమిటీని నియమించారు.

**లోకేష్ నాయకత్వంలో సమన్వయ కమిటీ..**

పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ కన్వీనర్‌గా 12 మంది సభ్యులతో మహానాడు సమన్వయ కమిటీ ఏర్పాటైంది. ఇందులో పల్లా శ్రీనివాసరావు కో కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ఇక సభ్యులుగా మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్య ప్రసాద్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ అమరనాథ్ రెడ్డి, జోనల్ కో- ఆర్డినేటర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో పాటు రాజేష్ కిలారులు సభ్యులుగా కొనసాగుతారు. ఇక పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు కన్వీనర్‌గా తీర్మానాల కమిటీని నియమించారు. ఇందులో 22 మంది సభ్యులు నియమితులయ్యారు. గురజాల మాల్యాద్రి, కింజరాపు అచ్చెన్నాయుడు, డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎంఏ షరీఫ్, నక్కా ఆనంద్ బాబు, కూన రవి కుమార్, వర్ల రామయ్య, కిమిడి కళా వెంకట్రావు, పి. అశోక్ బాబు, పంచుమర్తి అనురాధ, పి. కృష్ణయ్య, చెరుకూరి కుటుంబరావు, టీడీ జనార్దన్, కొమ్మారెడ్డి పట్టాభి రామ్, నీలాయపాలెం విజయ్ కుమార్, నన్నూరి నర్సిరెడ్డి, చిలువేరు కాశీనాథ్, సామ భూపాల్ రెడ్డి సభ్యులుగా నియమితులయ్యారు. ఇక కీలకమైన వసతి ఏర్పాట్ల కమిటీలో జిల్లా నేతలకు స్థానం కల్పించారు. కింజరాపు అచ్చెన్నాయుడు కన్వీనర్‌గా ఏర్పాటైన ఈ కమిటిలో మంత్రి ఎస్ సవిత, రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి, దామచర్ల సత్యనారాయణ, వీరంకి వెంకట గురుమూర్తిలు కో-కన్వీనర్లుగా బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి, రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, పుట్టా సుధాకర్ యాదవ్, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, జగన్ మోహన్ రాజు, బి.టెక్ రవి, చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, కె రితేష్ రెడ్డి, ముక్కా రూపానంద రెడ్డి, దేవినేని చందు, జంగాల వెంకటేష్, వినీల్ పులివర్తి, గంటా గౌతమ్, బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, కనగాల సాంబశివ రావు, షేక్ ఆరిఫ్‌లుగా కొనసాగుతారు. అదేవిధంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిపి పయ్యావుల కేశవ్, గుమ్మడి సంధ్యా రాణి, కాలవ శ్రీనివాసులు, బి.వి జయనాగేశ్వర రెడ్డి, ఎంఎస్ రాజు, నందమూరి సుహాసిని, నన్నూరి నర్సిరెడ్డి సభ్యులుగా సభా నిర్వహణ కమిటీని నియమించారు. ఇక కీలకమైన భోజనాల కమిటీకి బీసీ జనార్దన్ రెడ్డి కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ఇక సభ్యులుగా అనగాని సత్య ప్రసాద్, జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), మంత్రి ఎస్ సవిత, నంద్యాల వరదరాజుల రెడ్డి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, దామచర్ల సత్యనారాయణ, బీకే పార్థసారథి, చింతమనేని ప్రభాకర్, ఆరిమిల్లి రాధా కృష్ణ, పేరాబత్తుల రాజశేఖరం, సుగవాసి బాలసుబ్రమణ్యం, కేకే చౌదరి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కస్తూరి విశ్వనాథ నాయుడు, పరుచూరి కృష్ణ, కూరపాటి వెంకటేశ్వర్లు, బండి పుల్లయ్య, అజ్మీరా రాజు నాయక్, జనగాం నర్సింగ్ రావులు సభ్యులుగా కొనసాగుతారు. మంత్రి ఫరూఖ్ కన్వీనర్‌గా పత్రికా, మీడియా కమిటీ ఏర్పాటైంది. ఇందులో వంగలపూడి అనిత, కొలుసు పార్థసారథి, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ఆదిరెడ్డి శ్రీనివాసు, ఆనం వెంకట రమణా రెడ్డి, బి.వి వెంకట రాముడు, దారపనేని నరేంద్ర, శ్రీధర్ వర్మ, నీలాయపాలెం విజయ్ కుమార్, దూండి రాకేష్, తిరునగరి జ్యోత్స్న, ప్రకాష్ రెడ్డి సభ్యులుగా నియమితులయ్యారు. అదేవిధంగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ సారథ్యంలో ఆర్థిక వనరుల కమిటీ, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కన్వీనర్‌గా సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కన్వీనర్‌గా ఫోటో ప్రదర్శన కమిటీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సాధర్యంలో ప్రతినిధుల నమోదు కమిటీ, మంత్రి నిమ్మల రామానాయుడు కన్వీనర్‌గా సభ ప్రాంగణ పర్యవేక్షణ కమిటీ, ఎమ్మెల్యే పులివర్తి నాని కన్వీనర్‌గా సభా అలంకరణ కమిటీ, మంత్రి నారాయణ కన్వీనర్‌గా రవాణా కమిటీ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు కన్వీనర్‌గా వాహన పార్కింగ్ కమిటీ, మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయు స్వామి కన్వీనర్‌గా రక్తదానం, మెడికల్ క్యాంపు కమిటీ, మంత్రి కొల్లు రవీంద్ర కన్వీనర్‌గా వాలంటీరుల నిర్వహణ కమిటీ, మంత్రి గొట్టిపాటి రవికుమార్ కన్వీనర్‌గా 19 మంది సభ్యులతో జనసమీకరణ కమిటీ, మంత్రి వాసంశెట్టి సుభాష్ కన్వీనర్‌గా మహానాడు సుందరీకరణ, పరిశుభ్రత కమిటీని నియమిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జాబితా విడుదల చేశారు. దీంతో మహానాడు పనులు వేగం పుంజుకోనున్నాయి. నేతలు కడపకు చేరుకుని పనులను స్వయంగా పర్యవేక్షించనున్నారు.

# ఆంధ్ర కేసరి, బ్రహ్మానంద రెడ్డిలకు కాంగ్రెస్ నేతలు ఘన నివాళి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రులైన ప్రకాశం పంతులు, కాసు బ్రహ్మానంద రెడ్డిల చిత్ర పటాళ్లుకు కాంగ్రెస్ నేతలతో కలిసి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఘన నివాళ్ళి అర్పించారు. మాజీ ముఖ్యమంత్రులైన ప్రకాశం పంతులు 68వ,కాసు బ్రహ్మానంద రెడ్డి 31వ వర్ధంతులను పురష్కరించుకొని కాంగ్రెస్ నేతలు వేంపల్లెలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమర యోధునిగా, ఆంధ్ర రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా, సమైక్య మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి గా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. సైమన్ కమీషన్ కు ఎదురొడ్డి ఆంధ్ర కేసరిగా పేరు గాంచినట్లు చెప్పారు. విజయవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించిన ప్రకాశం బ్యారేజి ఆయన మానస ప్రాజెక్టు అన్నారు. అఆయన బట్టలు ఆయనే ఉతుక్కునే వారినే అంతటి నిరాడంబరుడు ప్రకాశం పంతులు అన్నారు. కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నరుగా, ఏఐసీసీ అధ్యక్షునిగా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు రాష్ట్రానికి, దేశానికి ఎంతో సేవ చేసినట్లు తెలిపారు. కాసు గొప్ప పరిపాలనాదక్షుడు అన్నారు. అలాగే సిసలైన సమైక్యతా వాది అన్నారు. బిసిలకు విద్యా, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించిన బిసిల దేవుడుగా పేరు గాంచినట్లు చెప్పారు. ప్రస్తుతం లక్షలాది మంది బిసిలు ఉన్నత చదువులు చదివి, ఉన్నత ఉద్యోగాలు పొంది, ఉన్నత ప్రమాణాలతో జీవించేటందుకు కారణం కాసు కల్పించిన రిజర్వేషన్లుతోనే అని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ



సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, వేంపల్లె, వేముల, చక్రాయపేట, పెండ్లిమర్రి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, వెంకటేష్, మహబూబ్ బాషా, రామాంజనేయరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, నాగరాజు, రమణ, వినయ్, వేమా రాజా, వేమయ్య, మదార్,సాయి పాల్గొన్నారు.

# అక్కడ నెమళ్ళ కనువిందు



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలోని తెలుగు గంగ కార్యాలయాల సముదాయం ఆవరణంలో నెమళ్లు కనువిందు చేస్తున్నాయి.ఐదు, ఆరు నెమళ్లు ఉపరితల నీటి ట్యాంకు వద్ద పెరిగిన చెట్లు, మొక్కల ప్రదేశంలో సంచరిస్తున్నట్లు పక్షి ప్రేమికుల నుండి వినవస్తున్నాయి. వాటికి హాని తలపెట్టే అవకాశం ఉన్నందున,అటవీ శాఖ అధికారులు వాటి రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


## పాస్‌పోర్టు పోయినది

ఆకుల వెంకట సురేష్ బాబుకు చెందిన S6233030 నెంబరు గల ఇన్‌డియన్ పాస్‌పోర్టు పోయియినది. ఆచూకీ తెలిసిన వారు దయచేసి మొబైల్ No. 9866104708 ద్వారా గాని ఈ క్రింద కనపరచిన చిరునామాకు గాని పంపవలసినదిగా కోరడమైనది.

Address: D.No. 10/439, Bellam Mandi Street, Near Vinayaka, Temple, Kadapa- 516001.

# ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ దారుణం

**ఎటువంటి అవినీతి ఆరోపణ లేని అధికారి**
**కేవలం రాజకీయ దురుద్దేశం తోనే ప్రభుత్వ ఉన్నత అధికారుల పై కేసులు**
**ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించిన వైకాపా నాయకులు**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్షపూరిత అక్రమ అరెస్ట్ లపై మంగళవారం పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో ఇంచార్జ్ అధికారికి వైసిపి నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు పత్రిక ముఖంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ దురుద్దేశం తో ప్రభుత్వ ఉన్నతాధికారుల పై అక్రమ కేసులు నమోదు చేసి జైలు కు పంపించడం జరుగుతోంది అని, కృష్ణమోహన్ రెడ్డి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన పాడా సంస్థ ప్రత్యేక అధికారి గా విధులు నిర్వహిస్తూ, పులివెందుల లోని ప్రజలతో మమేకమవుతూ ఈ ప్రాంతానికి సుపరిచిత వ్యక్తిగా, ఎటువంటి అవినీతి ఆరోపణ లేకుండా మంచి ప్రభుత్వ అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు,గత 20 ఏళ్లుగా పులివెందుల ప్రాంత ప్రజలకు, ప్రాంతానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సేవ చేస్తున్న వ్యక్తి. ఇటువంటి ప్రభుత్వ అధికారి పై, మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి మీద కేవలం రాజకీయ కక్ష సాధింపు లో భాగంగా అక్రమ కేసు ల్లో ఇరికించడం బాధాకరం, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి కాకుండా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి పై, పీఎస్ ఆంజనేయులు లాంటి ఉన్నత అధికారులపై అక్రమ కేసులు పెట్టి వేధించడం వంటి కార్యక్రమాలు మానుకొని హెూమ్ మినిస్టర్, ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమం అభివృద్ధి పై దృష్టి పెట్టాలని మీడియా ద్వారా వారికి తెలియచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్,



మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, రాష్ట్ర మాజీ చైర్మెన్ రసూల్, వైస్ ఛైర్మెన్ హఫీజ్, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి,కౌన్సిలర్ లు రాజశేఖర్ రెడ్డి, ఖాదర్ భాషా,పద్మనాభ రెడ్డి, కో ఆప్షన్ చంద్రమౌళి, వైసీపీ నాయకులు రంగాపురం మధు, కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి,విజయ్ భాస్కర్ రెడ్డి, రవి, తోటం శెట్టి హరి, శ్రీరాములు, యూత్ నాయకులు జశ్వంత్ రెడ్డి, మారుతి రెడ్డి, ప్రశాంత్, జహీర్ తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్గిఉండాలి

**మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి**



**బద్వేల్‌టౌన్, మేజర్‌న్యూస్:** బద్వేలు పట్టణంలో శివనగర్ సచివాలయం పరిధి నందు మంగళవారం సమాచార హక్కు చట్టం -2005 పైన కమీషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ఒక పౌరులు అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, టిపి బిఓ నరసయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ప్రిన్సిపల్ అన్నారెడ్డి బాలిరెడ్డి నేత్రదానం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం చిన్నన్న రూమ్‌లలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల విశ్రాంత ప్రిన్సి పల్ అన్నారెడ్డి బాలిరెడ్డి (82 సంవత్సరాలు) మంగళవారం మరణించడంతో అయన భార్య వెంకట లక్షుమ్మ, కుమారులు దామోదర్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి, కుమార్తె పూర్ణిమ జ్యోష్న, కోడళ్ళు రూప్ సుమన, సుచిత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని నివాసం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైద రాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భం గా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మని షి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వంతో బాధపడుతున్న అంధులకు చూపు ఇచ్చి అంధ రహిత సమా జంగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరు నేత్రదానం పై అవగాహనా కలిగి 9966509364 లేదా 7093204537లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు విశ్రాంత సైనికులు గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర రెడ్డి, భూపాల్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృత జ్ఞతాభినందనలు తెలిపారు.

## పోస్టర్ విడుదల



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మూడవ కౌన్సిల్ సమావేశం విజయవాడలో ఘనంగా జరగనుంది. ఎర్రగుంట్లలో పోస్టర్ను విడుదల చేశారు ఈ సందర్భంగా ఎర్రగుంట్ల కమిషనర్ శేష ఫణి మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్నటువంటి ఉద్యోగుల సమస్యలు ఉద్యోగులకు సంబంధించిన బకాయిల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి సంఘ నాయకులు తీవ్రంగా కృషి చేస్తున్నారు ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కూడా వచ్చే అవకాశం ఉంది ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కమలాపురం తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ ఓబులేసు గారు గూడ పత్రాల ద్వారా మునిసిపల్ కమిషనర్ శేష పని గారి ద్వారా గోడ పత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల అర్బన్ హెల్త్ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డితో పాటు హెల్త్ సూపర్వైజర్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కె.వి.కె, వనిపెంటలో పసుపు, మామిడి వేలం పాట నిర్వహణ

**కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ విద్యా రాణి**




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం, వనిపెంట నందునేటి ఉదయం 10 గంటలకు పసుపు మరియు మామిడి వేలముపాట నిర్వహిస్తున్నామని సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ బాలక్రిష్ణ, విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. విద్యా రాణి లు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో పండించిన పసుపు, మామిడి బుధవారము వేలం పాట జరుగును అని తెలిపారు. ఆసక్తి గల రైతు సోదరులు మరియు ఎఫ్ పి ఓ సభ్యులు ఈ వేలములో పాల్గొన వలసిందిగా తెలియచేయడమైనది. వేలములో పాల్గొనుట కు డోకెన్ తీసుకొని .100 రూపాయలు చెల్లించాలి. ఇతర సందేహాల కొరకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఫోన్ నెంబర్లు 9985666503, 93989 82828 ఈ ఫోన్ నెంబర్లకు కాల్ చేసి వివరాలు కనుకోవచ్చు అని శాస్త్రవేత్తలు తెలిపారు.

## జెసిటీ కాలేజీ విద్యార్థిని ఫస్ట్ ర్యాంక్

**రెండు స్వర్ణ పథకాలను కైవసం చేసుకున్న షేక్.నాఫియా తబస్సుమ్**




**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు నూరుల్లాహ్ కుమార్తె షేక్.నాఫియా తబస్సుమ్ అన్నా యూనివర్సిటీకి అనుసంధానం జె.సి.టీ కాలేజీ లో ఫస్ట్ ర్యాంక్ సాధించి రెండు స్వర్ణ పథకాలను కైవసం చేసుకుందని తండ్రి నూరుల్లాహ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెసిటి ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజ్ ఆఫ్ కోయంబత్తూర్‌లో ఈ.సీ.ఈ పూర్తి చేసి కాలేజీలోని ఫస్ట్ ర్యాంక్ వచ్చిన శుభ సందర్భంలో కాలేజీ యాజమాన్యం రెండు స్వర్ణ పథకాలను బహుకరించినట్లు షేక్.నాఫియా తబస్సుమ్ తండ్రి పులివెందుల వాసి జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్ తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రతి విద్యార్థిని విద్యార్థి ఇష్టపడి ఉన్నత చదువులు చదివి అటు కాలేజీకి తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్రంలో కొనసాగుతున్న కక్ష్య సాధింపు ధోరణి

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర వ్యవసాయ జాయింట్ సెక్రెటరీ మేకల వీరభాస్కర్‌రెడ్డి**



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వైఎస్ ఆర్సిపి నాయకులను కార్యకర్తలను లక్ష్యంగా చేసు కొని కక్ష సాధింపు ధోరణితో పరిపాలన సాగుతుందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర వ్యవసాయ జాయింట్ సెక్ర టరీ మేకల వీర భాస్కర్ రెడ్డి అన్నారు మంగళవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆయన మాట్లా డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కలలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని, ప్రజలకు నమ్మించి ఎన్నికలు అయిన తర్వాత అధికారం చేపట్టిన ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలేసి వేశారని అన్నారు. ప్రజా పరిపాలన పట్టించుకోకుండా వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలను టార్గెట్ చేస్తూ వారి పైన కక్ష్య సాధింపు ధోరణితో కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నారని ద్వజమెత్తారు. ఎన్నికలు చెప్పిన హామీలను నెరవేర్చాలన్నారు .ఇప్పటి వరకు కేవలం పెన్షన్ల పథకం మాత్రమే అమలు చేసి మిగిలిన పథకాలపై కుటమి ప్రభుత్వం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదన్నారు.

**GOVERNMENT OF ANDHRA PRADESH**
Municipal Administration Department
Badvel Municipality

| SI No | e-Procurement Notice | Name of Grant | Number of works | Estimate Contract value(in Lakhs) |
|---|---|---|---|---|
| 1. | 28 to 46/2025-26/E1 | General Fund | 19 | 196.24 |
| 2. | 47 to 50/2025-26/E1 | $15^{th}$ FCG | 4 | 41.66 |
| | TOTAL | | 23 | 237.90 |

Bid document download start Date & time 22.05.2025 05.00 PM
Bid document download End Date & time 29.05.2025 05.00 PM
Bid submission closing Date & time 29.05.2025 05.30 PM

**All rights are reserved to the commissioner to cancel or reject the tenders without assigning any reasons and there of**

Contact: Further details can be seen @e-procurement market place at https://www.tender.apeprocurement.gov.in
contact: Deputy Executive Engineer (8179611207), Commissioner (9959555838)

**V.V. NARASIMHA REDDY**
Commissioner
Badvel Municipality

# 50 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

## -బొలెరో వాహనం స్వాధీనం -ఎస్ఐ వినోద్ కుమార్



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎర్రబల్లె క్రాస్ రోడ్డు వద్ద బొలెరో వాహనంలో అక్రమంగా తరలి వెళ్తున్న 50 బస్తాల రేషన్ బియ్యాన్ని బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ఎస్ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో, నమ్మకమైన సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీల్లో, ఎర్రబల్లె క్రాస్ రోడ్డు వద్ద బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో 50 బస్తాల ప్రభుత్వ సబ్సిడీ రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. దీనిపై విచారించగా దువ్వూరు టౌన్‌కు చెందిన మారుగాని సురేంద్ర అను వ్యక్తి ప్రభుత్వం వారు ప్రజలకు ఇచ్చే సబ్సిడీ రేషన్ బియ్యం ను అక్రమంగా గ్రామాలలో కొనుగోలు చేసి అమ్ముతున్నట్లు గుర్తించి అతనిని అరెస్ట్ చేసి ఎపి 39 యు ఎం 5448 నెంబరు గల వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం

## మినీ మహానాడుకు తరలి వెళ్లిన నాయకులు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరులోని భారత్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన టిడిపి నియోజకవర్గమినీ మహానాడు సభకు రాజుపాళెంమండలం నుంచి పెద్ద ఎత్తున ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు ఎంతో ఉత్సాహంగా టిడిపి శ్రేణులు మండలంలో ని అన్ని గ్రామాల నుంచి వెళ్లారు తెలుగుదేశం పార్టీ జెండాను చేత పట్టుకుని యువకులు మినీ మహానాడు విజయవంతం చేసేందుకు ద్విచక్ర వాహనాల్లో బయలుదేరారు పర్లపాడు మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి కొర్రపాడు కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి మైలవరం కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ బూతురువెంకట జయరామిరెడ్డి గోపాయపల్లె లక్ష్మీనారాయణ రెడ్డి సుబ్బిరెడ్డి రామ సుబ్బారెడ్డి కొట్టాల జగన్ మోహన్ రెడ్డి చిన్న శెట్టిపల్లె సూర్య నరసింహారెడ్డి కూల్లూరు మల్లికార్జున రెడ్డి శ్రీనివాసుల రెడ్డి కుమ్మర పల్లె వెంకటరామిరెడ్డిఅర్కటవేముల క్రిష్ణారెడ్డి సత్యనారాయణ రెడ్డి రమణారెడ్డి వెలవలి జయవీర ప్రతాపరెడ్డి టంగుటూరు సంజీవరెడ్డి అమిర్ భాషసోమాపురం వెంకటసుబ్బన్న ఉప్పలపాడు తాటి శ్రీనివాసులు తదితరుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లారు.

# డా. సాయి రమేష్ కు అవార్డు రావడం పట్ల హర్షం

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వినియోగదారుల ఆశాజ్యోతి డాక్టర్ ఆర్.సాయి రమేష్ దామోదర రావు కు నేషనల్ పీస్ వారియర్ 2025 అవార్డు రావడం పట్ల ది నేషనల్ కన్సూమర్ రైట్స్ కమిషన్ స్టేట్ కోఆర్డినేటర్ మద్దెల సురేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. నగరంలోని స్థానిక ద్వారకానగర్ లో ఉన్న ఆ సంస్థ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనఃతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి, సమానత, సామాజిక న్యాయం, వినియోగదారుల హక్కులు కోసం నిరంతరంగా డా.సాయి రమేష్ దామోదర రావు పోరాడుతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారులకు మార్గ దర్శిగా నిలిచిన వినియోగదారుల ఆశాజ్యోతి అయిన వారికి "నేషనల్ పీస్ వారియర్ అవార్డు 2025" లభించడం ఎంతో గర్వకారణమని చెప్పారు. మే 21న జరుపుకునే "ఆంటి టెర్రరిజం డే" సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును రీచ్ వర్తి ఫౌండేషన్ సంస్థ అధ్వర్యంలో గౌరవంగా అందజేయడం జరిగిందన్నారు. డా. సాయి రమేష్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మరియు ఉమెన్, చైల్డ్ ప్రొటెక్షన్ ఫౌండేషన్‌కు ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వినియోగదారుల హక్కులు, మహిళా సాధికారత, బాలల రక్షణ కోసం ఆయన నిరంతర కృషి దేశవ్యాప్తంగా విశేషంగా గుర్తింపు పొందింది. ఉత్తమ సామాజిక సేవకుడిగా ఆయన సేవలు సమాజాన్ని సానుకూల మార్గంలో దారితీసేలా ప్రభావాన్ని చూపాయని అయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆయన అనేక సేవా కార్యక్రమాల ద్వారా వందలాది కుటుంబాల్లో వెలుగు నింపారు. ఘతంలోను డా.ఏ. పి. జె. అబ్దుల్ కాలం నేషనల్ అవార్డ్స్, మహాత్మా జ్యోతిబా పూలె నేషనల్ అవార్డు, నేషనల్ పీస్ అంబాషడర్ అవార్డులు అనేకం వచ్చాయని తెలిపారు.

# జూనియర్ ఎన్టీఆర్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పొద్దుటూరు పట్టణంలో మరియు దువ్వూరు మండలం నీలాపురం గ్రామం నందు మంగళవారం టౌన్ అధ్యక్షుడు కందుల నాగేశ్వరరావు రెడ్డి ఆధ్వర్యంలో మాట్లాడుతూ సినీరంగంలో నటనతో, డాన్స్ తో, డైలాగ్ డెలివరీ తో, తనదైన శైలిని తో స్థాపించుకున్న యంగ్ టైగర్ ఎన్టీఆర్ , హీరో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మధ్యాహ్నం 12:30 గంటలకు సుధా థియేటర్ నందు కేకు కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం. సుమారుగా 500 మంది ఎన్టీఆర్ అభిమానులు పాల్గొనడం జరిగింది. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాలాభిషేకం చేశారు. ఎన్టీఆర్ అభిమానులు భారీ కటౌట్లు సుధా థియేటర్లో ఏర్పాటు చేశారు. అభిమానుల కోసం సుధా యజమాన్యం యమదొంగ మూవీ ఫ్రీ రిలీజ్ ఈవెంట్ సినిమా ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమంలో షరీఫ్, చోటా, దువ్వూరు ఎన్టీఆర్ యువ సేన కాశి బోయిన బ్రహ్మయ్య, కనుమల నరేష్, కొండబోయిన నరసింహులు, పల్లె శివ, కొండబోయినా హరీష్, ఎన్టీఆర్ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు సంగీతం పై అవగాహన




**చాపాడు, మేజర్‌న్యూస్:** చాపాడు మండల శాఖా గ్రంథాలయంలో మంగళవారం 19వ రోజు వేసవి విజ్ఞాన శిబిరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు సంగీతం పైన అవగాహనా కల్పించారు. సంగీతము మొట్టమొదటగా గీతం వాయిద్యం నృత్యంను సంగీతం అంటారు. రాగం స్వరం తాళంను కూడా సంగీతం అంటారు. ఈ సంగీతం సామవేదము నుండి వచ్చింది. సంగీతములు 2 రకాలు 1,భారతీయ సంగీతము 2, పాశ్చాత్య సంగీతము అంటారు. భారతీయ సంగీతాన్ని ఇంగ్లిష్ లో ఇండియన్ మ్యూజిక్ అని తెలుగులో రాగసంప్రదాయ పద్ధతి అని. పాశ్చాత్య సంగీతమును ఇంగ్లిషులో వెస్టన్ మ్యూజిక్ అని తెలుగులో స్వర సంప్రదాయ పద్ధతి అని అంటారు. ఇప్పుడు మనము నేర్చుకునే సంగీతమును కర్ణాటక సంగీతము అని అంటారు. భారత దేశము 2 రకాలు 1ఉత్తర భారతదేశం. 2 దక్షిణ భారత దేశం ఉత్తర భారత దేశమును హిందూ స్థాని సంగీతము అని దక్షిణ భారత దేశమును కర్ణాటక సంగీతము అని అంటారు. కర్ణాటక సంగీతాన్ని ముందుగా కరై నాడు అని అంటారు. ఇప్పుడు అది కర్ణాటక సంగీతముగా మారిందని. కరై అంటే : సముద్రతీరమని, నాడు అంటే : ప్రాంతము దీనిని ఇంకొక విధముగా కర్ణాలకు ఇంపుగా ఉంది కాబట్టి కర్ణాటక సంగీతము అని అంటారు. సంగీతములోని స్వరాలను సప్త స్వరాలు అని అవి 7 స్వరాలు అవి స రి గమపద లని గ్రంథాలయ అధికారి శివ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ రోజు కార్యక్రమంలో 18మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# జమ్మలమడుగులో మినీ మహానాడు



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** 43 సంవత్సరాల టిడిపి మహానాడును కడపలో నిర్వహిస్తున్నామని వాటిని వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి మహానాడు కార్యక్రమాలను వీక్షిస్తాడని టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మంగళవారం జమ్మలమడుగు లోని నానుబాల ఫంక్షన్ హాల్ లో తెదేపా ఇంఛార్జి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు కొత్త పింఛన్ల పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు నెలకు రూ.15వేల పథకాలను ప్రవేశపెట్టబోతున్నారన్నారు. వీటిని ప్రజల్లోకి కార్యకర్తలు బలంగా తీసుకొని పోవాలన్నారు. మహానాడు కార్యక్రమంలో మొదటి రోజు ప్రతినిధులతో సంస్థాగత నిర్మాణం గురించి సభ, రెండవ రోజు రాయలసీమ అభివృద్ధిపై చర్చ,మూడవరోజు బహిరంగ సభ ఉంటుందన్నారు. 2029 ఎన్నికలనాటికి వైఎస్ఆర్సిపి పార్టీ ఉండదన్నారు. స్టీల్ ప్లాంట్ పనులు త్వరలో జరుగుతాయని ముఖ్యమంత్రి పర్యవేక్షణకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి సిద్ధార్థ్, జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్, రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ కమిటీ సభ్యులు కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖకు విశిష్ట సేవలందించిన సన్నీ జాగిలం మృతి

## పేలుడు పదార్థాలను గుర్తించడంలో నేర్పరి - పోలీస్ లాంఛనాల నడుమ ఖననం

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ శాఖకు 2013 నుండి విశేష సేవలందించి 9 నెలల క్రిందట పదవీ విరమణ పొందిన 'సన్నీ' అనే పోలీస్ జాగిలం మంగళవారం వయో భారంతో సాధారణ మృతి చెందింది. జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు ఆర్.ఐ టైటస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 'సన్నీ' పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీస్ శాఖకు సన్నీ సేవలు చిరస్మరణీయమని ఆర్.ఐ టైటస్ కొనియాడారు. జాగిలం మృతికి సంతాప సూచకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించారు. లాబ్రడార్ జాతికి చెందిన సన్నీని (హ్యాండ్లర్ ఏ.ఆర్.పి.సి 2275) పలు వివి ఐ.పి ల బందోబస్తు విధులు, సి.ఎం బందోబస్తు విధులు, గోదావరి పుష్కరాలు, తిరుమల బ్రహ్మోత్సవాలలో సమర్ధంగా విధులు నిర్వహించి పలువురి ప్రశంశలు పొందింది. అంతేకాకుండా అసెంబ్లీ బందోబస్తు విధుల్లో, ఎన్నికల ప్రకృతిలో బందోబస్తు విధుల్లో, కౌంటింగ్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకుంది.




పోలీస్ పోలీస్ లాంఛనాల తో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో బి.డి టీం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త గుండె పోటుతో మృతి చెందిన నవాజ్ షరీఫ్

**పేద కుటుంబాన్ని ఆదుకోవాలి: గ్రామప్రజలు**



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడులో ఎలక్ట్రికల్ షాప్ లో కూలీ గా పని చేస్తున్న నవాజ్ షరీఫ్ (48) మంగళవారం హార్ట్ ఎటాక్ తోమృతిచెందారు.కలసపాడులో నవాజ్ షరీఫ్ ఎలక్ట్రికల్ షాప్ లో కూలీ గా పని చేస్తు జీవనం గడిపే వారని,తన భార్య వికలాంగులరాలు వీరికి 12 సంవత్సరాల వయస్సు గల కుమారుడు ఉన్నాడు. మృతుడు నవాజ్ షరీఫ్ మృతి చెందడం వలన ఒక కుటుంబం కష్టాల్లో పడిందని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరుపేద కుటుంబాన్ని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు అధికారులు నిరు పేద కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు గ్రామ ప్రజలు ప్రభుత్వం ఈ పేద కుటుంబాన్ని ఆదుకొని నవాజ్ షరీఫ్ కుటుంబాని కి సహాయం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బ్రిటిష్ వారిని ఎదిరించిన ఆంధ్ర కేసరి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ముద్దుగా పిలుచుకునే ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు అని జెకె విద్యా సాంస్కృతిక క్రీడాభివృద్ధి రాష్ట్ర అధ్యక్షులు లయన్ పటాన్ ఖాదర్ బాషా అన్నారు. మంగళవారం మన ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భముగా 7 రోడ్ల సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఆర్కె రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో జెకె లయన్ పటాన్ ఖాదర్ బాషా పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకాశం పంతులు వారాలు వసూలు చేసుకుని కృషి పట్టుదలతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారన్నారు. అలాగే బ్రిటిష్ సైమాన్ కమిటీకి ఎదురుగా నిలబడి పోరాడిన మహా నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులుగ అని ఆయన గుర్తు చేసినారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రెహ్మాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలి

**సిఐటీయు నేతల డిమాండ్**



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక కర్షక రైతు అంగన్వాడి డిమాండ్స్ ను విధానాలను మంగళ వారం తహసీలాద్ర్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకురాలు మేరమ్మ జిల్లా నాయకులు విజయమ్మ సిపిఎం మండల కార్యదర్శి సగిలి గురయ్యా మాట్లాడుతూ నల్ల లేబర్ కోడులను చట్టాలను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 కల్పించాలని ప్రభుత్వ సంస్థల ప్రైవేట్ కర్ణ వి రమణ చేయాలనిలాల్లో పనిచేసే కార్మికులకు గుర్తింపు కార్డులో కల్పించి కాంట్రాక్టు ఓట్స్ రేసింగ్ విధానాన్ని రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ తమ న్యాయమైన కోరికలను తీర్చాలని వారన్నారు ఉపాధి హామీ పథకంలో పని దినాలను 200 రోజులకు పెంచి కనీస రోజువారి కూలీ 600 రూపాయలు కల్పించాలని కార్మికులకు అదేవిధంగా బ్రిటిష్ కాలం నాటి కార్మిక చట్టాలు ఉంటే బిజెపి మోడీ అమితాషా ప్రభుత్వం దుర్మార్గంగా కార్మికులను రైతులను ఉక్కు పాదంతో తొక్కుతూ దొంగ నల్లలేబర్ కోర్టును తీసుకొని రావడం మోడీకి బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటుగా అని వారన్నారు లేబర్ కోడ్ అమూల్ లోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వం లోకి వెళ్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమ్మెలో పాల్గొన్నవారు ఆవాజ్ నాగూర్ వల్లి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు విశాన్ పేరా అంగన్వాడి వర్కర్స్ ఓబులమ్మ వసుంధర రంగ లక్ష్మి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# యురేనియం టైయిల్ పాండ్‌ను పరిశీలించిన టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

**యురేనియం ప్రాంత ప్రజలకు న్యాయం చేస్తా - యురేనియం ప్రాంత ప్రజలు ఎవరు ఆ ధైర్యపడవద్దు**





**కడప - ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** యురేనియం టైయిల్ పాండ్ వల్ల జరిగే నష్టాలను యూరినేయం ప్రాంత ప్రజలు బీటెక్ రవి కి వివరించడం జరిగింది.టైయిల్ పాండ్ ప్రాంతాన్ని యురేనియం ప్రాంత ప్రజలతో కలిసి పరిశీలించడం జరిగింది. పులివెందుల నియోజకవర్గం వేముల మండలం కేకే కొట్టాల గ్రామం వద్ద ఉన్న టైలింగ్ ఫాంట్ సందర్శించిన పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి. టైలింగ్ ఫాంట్ ఎత్తును పెంచేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని అయితే ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించేంతవరకు కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. అలాగే అవసరమైతే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కూడా ఇక్కడికి వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. వేముల మండలం కేకే కొట్టాల గ్రామం వద్ద ఉన్న టైలింగ్ పాంటును సందర్శించిన పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి టైలింగ్ పాంట్ ఎత్తును పెంచేందుకు యూసిఐఎల్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. నష్టపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించాలని. టైలింగ్ పాంటును వెంటనే పునర్ నిర్మించకపోతే యురేరియం కర్మాగారం మూతపడుతుందని టైలింగ్ పాంట్ ఎత్తును వెంటనే పెంచకపోతే వర్షం నీరు ఎక్కువ రావడంవల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా టైలింగ్ పాంటును మరియు యురేనియం కర్మాగారాన్ని సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల టిడిపి నాయకులు పార్థసారథరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి మండల టిడిపి నాయకులు సంబంధిత అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని దశదిశలా వ్యాప్తి చేసిన వ్యక్తి ఎన్టీఆర్

**టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని దశదిశలా వ్యాప్తి చేసిన వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని వాసవీ సర్కిల్ సమీపంలోని భారత్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మినీ మహానాడు కు ఆయన పట్టణంలోని 11వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడితే, ఆయన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీతో అభివృద్ధి చేసి ఉమ్మడి, విభజిత ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధికి కృషి చేశారన్నారు. త్వరలో జరగబోయే మహానాడు కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలతో కలిసి వెళ్లి విజయవంతం చేస్తామని తెలిపారు.

# ఘనంగా ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని కలసపాడు గ్రామంలో పురాతన ఆలయము గావించబడిన శ్రీ ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం రెండవ రోజులో భాగంగా ఉదయం పాతకాల పూజ యంత్రాలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం మన్య సూక్త శ్రీ సూక్త నవగ్రహ హెూమం అభయాంజనేయ స్వామి గణపతి నవగ్రహాలు నాగులు విగ్రహాలు కు గ్రామోత్సవం కలసపాడులో పురవీధుల గుండా ఊరేగింపుగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి కలసపాడు ప్రజలు పెద్దలు భక్తులు పాల్గొన్నారు వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం దీక్ష హెూమం అభిహెూస హెూమం ధ్యాన గది వాసం మంగళహారతి తీర్థప్రసాదాలు జరిగాయి ఈ కార్యక్రమంలో పూజారులు వారణాసి రమణయ్య స్వామి సుబ్బారావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక లేబర్ కోడ్స్‌లను రద్దు చేయాలి - సిఐటియు




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలో అంబేద్కర్ విగ్రహం ముందు సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక రైతు విధానాలను వ్యతిరేకించండి అంటూ ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు మాట్లాడుతూ నల్ల లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, కనీస వేతనం 26000 కల్పించాలని, ప్రభుత్వ సంస్థల ప్రవేశికరణ విరమణ చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు కల్పించాలని, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ తమ న్యాయమైన కోరికలను తీర్చాలని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాలను 200 రోజులకు పెంచి కనీస రోజు వారి కూలి 800 రూపాయలు కల్పించాలని అసంఘటిత రంగమైన కార్మికులకు ఉన్న సంక్షేమ బోర్డును ఎత్తివేయడం దుర్మార్గం అని వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఆటోసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిని రద్దుచేయాలని వారన్నారు బ్రిటిష్ కాలం నాటి కార్మిక చట్టాలు ఉంటే ఇప్పుడు బిజెపి మోడీ అమిత్ షా ప్రభుత్వం దుర్మార్గంగా కార్మికులను రైతులను కర్షకులను ఉక్కుపాదంతో తొక్కుతూ నల్ల లేబర్ కోడ్స్ ను తీసుకొని రావడం బీజేపీ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వం లోకి వెళ్తారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ నాయకురాలు షేక్ గౌసియా భేగం, రవి ప్రసాదు, మేరీ రమణయ్య, సాయి ఓబులయ్య, రఫాయిల్ లచ్చమ్మ, జమాల్, ఫాతిమా, ఓబులమ్మ, అంజయ్య, రహమత్, బి దస్తగిరమ్మ కార్మికులు కర్షకులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని బీటెక్ విద్యార్థిని మృతి

**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని అంబకపల్లి రోడ్డు సమీపంలో ఫ్యాన్ ఉరేసుకొని స్వాతి అనే యువతి మృతి చెందింది. పోలీసుల కథన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి వరప్రసాద్ కళావతిల కుమార్తె స్వాతి బిటెక్ పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం లేకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది ఫ్యాన్ కోరేసుకొని మురిచేతినట్లు సిఐ చాంద్ భాషా తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# కార్మికుల హక్కులను హరించే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా




**బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్ :** నేడు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డిఓకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ స్వతంత్ర పూర్వం బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఆప్కాస్ సంస్థను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే చర్యలను విడనాడాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా విస్తరింప చేయాలని, భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్ లను సత్వరమే పరిష్కరించాలని, రాష్ట్రంలో 12వ వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని ఆలోపు మధ్యంతర భృతి ఇవ్వాలని, సిపిఎస్ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తదితర సమస్యలను పరిష్కరించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని లేనిపక్షంలో జూలై 9 వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గంగనపల్లె నాగార్జున,గంప సుబ్బరాయుడు, శివకుమార్,హరి, మున్సిపల్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు ,సత్యరాజు,దేవమ్మ,రామయ్య,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే -2025 కు సంబంధించి ఈరోజు అనగా 20-05-2015 కడప జిల్లాలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరిగింది. హిందీ పరీక్షకు గాను జిల్లాలో 28 సెంటర్స్ లలో ప్రైవేట్ అభ్యర్థులు 223 మందికి గాను 81 మంది హాజరు అయ్యారు. అందులో 142 మంది గైర్హాజరు అయ్యారు. జిల్లాలో మంది ఫ్లైయింగ్ స్వాడ్ బృందాలు సెంటర్లను మరియు కడప నందు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ యస్. షంషుద్దీన్ 4 సెంటర్స్ మొత్తం 12 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా నందు ప్రశాంత వారతవరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్.యస్. షంషుద్దీన్ తెలిపారు.

# గండి క్షేత్రంలో ఘనంగా ప్రారంభమైన హనుమజ్జయంతి ఉత్సవాలు



(మొదటి పేజీ తరువాయి)

తీర్థ ప్రసాద వినియోగం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పై కార్యక్రమాలన్నీ ప్రధాన అర్చకులు కేసరి స్వామి,ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి పర్యవేక్షణలో జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పారాయణదార్ రామమోహన్ శర్మ, అర్చక ముఖ్య అర్చకులు రాధాగోపాలాచార్యులు, సహాయ అర్చకులు రఘు స్వాములు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఏపీ హాజీల హజ్ యాత్ర

### హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ భాషా



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మే 12వ తేదీ నుండి హాజీల హజ్ యాత్రలు మొదలయి కర్ణాటక బెంగళూరులో మొదలయి మంగళవారం నాడు తెలంగాణలో ముగిసినదని, వచ్చే ఏడాది తప్పుకుండా కడప, విజయవాడలో హజ్ హౌస్ మొదలు పెట్టి ఏపీ నుండే హాజీ లను పంపిస్తాము అని హాజీ లకు మాట ఇచ్చిన మైనార్టీ మినిస్టర్ ఎస్. ఎమ్. డి. ఫరూక్, ఏపీ ప్రభుత్వ మైనార్టీల సలహా దారులు షరీఫ్, హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం తెల్లవారు జామున నుండే హాజీలకు అన్ని సౌక్యారాలు సమాకూర్చి యత్రికులను హజ్ కమిటీ బృందం సాగనం పారు. బెంగళూరు, తెలంగాణ హజ్ కమిటీ చెర్మెన్‌లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన ఏపీ హజ్ కమిటీ చెర్మెన్ హస్సన్ భాషా, హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా,హజ్ కమిటీ చెర్మెన్, డైరెక్టర్లు, కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఎగ్జాక్యూటివ్ ఆఫీసర్ గౌస్ పీర్ సన్మానించారు.

# మహానాడును విజయవంతం చేయాలి

### టిడిపి నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** కడపలో ఈనెల 27 నుండి 29 వర కు జరిగే మహానాడును కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విజయవంతం చేయాలని టిడిపి నగర అధ్యక్షుడు శివకొండా రెడ్డి కోరారు. నగరంలోని రెడ్డి కాలనీలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందని, గాలేరు నగిరి, తెలుగు గంగ ప్రాజెక్టులు చంద్రబాబు హయాంలో జరిగాయన్నారు. పారిశ్రామికంగా సీమ అభివృద్ధి చెందాలంటే, చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలన్నారు. పెట్టుబడిదారులు సీమలో పరిశ్రమ లు నెలకొల్పేందుకు ఆసక్తి చూపిస్తున్నారని, కియా కార్ల కంపెనీ చంద్రబాబు చలువే అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే నారా లోకేష్ ముఖ్య లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, శివరాం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంకురార్పణ హోమం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక మెయిన్ బజార్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమంత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అంకురార్పణ హోమం నిర్వహించినట్లు ఆలయ ఈవో విశ్వనాథరెడ్డి, అర్చకులు హరిప్రవిన్‌లు తెలిపారు. హిందూ బంధువుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు హనుమంత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. మొదటిరోజు గణపతి పూజతో ప్రారంభమై పుణ్యా వచనం, విశ్వేక్షణ ఆరాధన తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. దాతల సహకారంతో మూడు రోజులు పాటు హోమాలు నిర్వహిస్తారన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. 22వ తేదీన హనుమాన్ జయంతి ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# సిపిఐ మూడవ మండల మహాసభను జయప్రదం చేయండి



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** ఈనెల 27 సిపిఐ కలసపాడు మండల మహాసభ విజయవంతం కోసం కరపత్రాలు పంపిణీ చేసిన సిపిఐ నాయకులు ఈనెల 27 వ తేదీ మంగళవారం సిపిఐ మూడవ మండల మహాసభ ను జయ ప్రదం చేయాలని, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ , సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ లో కలసపాడు మండలంలోని రామాపురం నుండి శంఖవరం వరకు అన్ని గ్రామాలలో కరపత్రాలు విడుదల చేసి కార్యకర్తలు పార్టీ సభ్యులు అభిమానులు శ్రేయోభిలాషులు సంసిద్ధం కావాలని వారు కోరారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కలసపాడు మండలం జిల్లాకు చివరి బార్డర్ లో ఉండడం వలన అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని పేదవాడికి గూడు కోసం మూడు సెంట్లు జాగా, కుటుంబ జీవనం కోసం రెండు ఎకరాల బంజరు భూమి, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల కొరకు క్రొత్తగా పింఛన్లు ఇస్తామని, ఎంక్వయిరీ పేరుతో పాత పింఛన్లు తొలగించవద్దని,, ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల కేటాయిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాలయాపన చేయవద్దని, ఉచిత గ్యాస్ సిలిండర్లకు అమౌంట్‌ను అకౌంట్లో జమ చేయాలని, ఎప్పుడు ఎప్పుడు అన్ని విద్యార్థులు ఎదురుచూస్తున్న అమ్మఒడి పథకాన్ని మహిళలకు అందించాలని, రైతులకు భరోసా కల్పించడంలో, సన్న కారు రైతుల కోసం డ్రిప్పులు నూతన బోర్లు వేయించి రైతులను ఆదుకోవాలని, కలసపాడు మండల ప్రజల చిరకాల కోరిక, ఆకాంక్ష, రాచెరువు ను మినీ ప్రాజెక్టుగా చేయాలని పలు సమస్యల పైన ఈనెల 27వ తేదీ మండల సమావేశంలో జిల్లా నాయకత్వం చర్చించుకుని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపంలో ప్రజా సమస్యల కోసం అనునిత్యం పోరాటం చేస్తామని దానికి ప్రజలందరూ సంఘీభావం తెలియజేసి చేయూత అందించి ముందుకు నడిపించాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాష, రమణారెడ్డి, చిన్నప్ప, రాయప్ప, నారాయణ, షరీఫ్, హరి, సందం భాషా, రాముడు, ఆదిలక్ష్మి, శ్రీను, పార్టీ సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### సిఎంఆర్ఎఫ్‌తో ఎందరో పేదల ప్రాణాలు కాపాడుదాం

### టిడిపి పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి



**పులివెందుల- వేముల మేజర్‌న్యూస్:** శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి ఆదేశాల మేర కు పులివెందుల పట్టణంలో సిఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో, సిఎం ఆర్ఎఫ్‌తో నియోజకవర్గం లోని ఎందరో పేదల ప్రాణా లు కాపాడుతున్నామని మై సూరా రెడ్డి అన్నారు. వేముల మండలం గొందిపల్లి పంచాయితీలోని రంగోరుపల్లె గ్రామంలో ఉండే కళ్ళమల్ల శ్రీనివాసులురెడ్డికి రూ. 1,00,000లు లబ్ధిదారునీ ఇంటి దగ్గరకే వెల్లి చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా బొజ్జ మైసూరా రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అంది స్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోం దని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి , బొజ్జ గంగాధర్ రెడ్డి గంగ చంద్రారెడ్డి రమేష్ రెడ్డి మదన్ మోహన్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

# కడప జిల్లాకు తీరని అన్యాయం

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఈనెల 27, 28, 29వ తేదీలలో మహానాడు నిర్వహిస్తూ మరొక వైపు జిల్లాకు అన్యాయం చేస్తోందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు.మంగళవారంపోరుమామిళ్లలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 11 నెలల పాలనలో కడప జిల్లాకు అనేక విధాలుగా అన్యాయం జరిగిందన్నారు. పునర్విభజన విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు కాలేదు.విభజన చట్టం ప్రకారం బుందేల్ ఖన్డ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు కాలేదు.రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా కడప - రాయ చోటి - మదన పల్లి - బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గం పనులు నిలిచిపోయాయి. కడప - రాజంపేట - కోడూరు - రేణిగుంట జాతీయ రహదారి టెండర్ అయి 10 నెలలు అయినా కూడా పనులు మొదలు కాలేదు. నేషనల్ మెడికల్ కమీషన్ పులివెందుల మెడికల్ కళాశాలకు 50 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు చేస్తే, కూటమి ప్రభుత్వం వద్దని లేఖ రాయడం దుర్మార్గం అన్నారు. ఇంతవరకు కళాశాల ప్రారంభం కాలేదు.కాసిరెడ్డి నాయన జ్యోతిక్షేత్రంలో అక్రమంగా కట్టడాలు కూల్చి వేయడం అన్యాయం అన్నారు. తెలుగుగంగ, గాలేరు నగరి,వెలుగొండ ప్రాజెక్టుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి పారిశ్రామిక వాడకు రు 250 కోట్ల తో ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేయగా టిడిపి కూటమి ప్రభుత్వం దీనిని అమరావతికి తరలిస్తూ 24-9-2024 న జీవో జారీ చేసింది.ప్రజాగ్రహానికి భయపడి ఆ ప్రయత్నం తాత్కాలికంగా విరమించుకుంది. గతంలో కడప జిల్లా నుండి ముఖ్యమంత్రి,ఉప ముఖ్య మంత్రి వుండేవారు. కూటమి ప్రభుత్వంలో జిల్లానుంచి కనీసం ఒక మంత్రి పదవి కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం మూడు ధపాలుగా కొండవీటి చాంతాడులా నామినేటెడ్ పదవులు ప్రకటించింది. అందులో కడప జిల్లానుంచి కనీసం ఒకరికి కూడా లామినేట్ పదవి ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. పుష్పక విమానం లాంటి టిటిడి బోర్డులో కడప జిల్లానుంచి ఒక్కరూ లేరు.మహానాడు లోపల పైన పేర్కొన్న అన్యాయాలలో కనీసం కొన్నింటినైనా పరిష్కరించాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి సూచించారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు అధ్యక్షులు అన్వర్, మరియు కాంగ్రెస్ పార్టీ నేతలు పీర, మహబూబ్ పీర్, మూజాహిద్, షైక్షా, ఆసిఫ్,అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న, నాగరాజు, రమణ, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# జెవివి ఆధ్వర్యంలో గంగయ్యకు ఘన సన్మానం

### గంగయ్య సేవలు అమోఘం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఆఫ్రిది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గంగయ్య అందిస్తున్న సేవలు విలువైనవని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ అన్నారు. గత రెండు వారాలుగా సమ్మర్ క్యాంపులో గంగయ్య విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పై శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆఫ్రిది, జె వి వి నాయకులు ఖాసిం వల్లి, మస్తాన్ వల్లి ఆధ్వర్యంలో విద్యార్థులు గంగయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాదాపీర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్లము పై పట్టు సాధించేలా గంగయ్య విద్యార్థులకు చక్కగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఆంగ్లభాష పై పట్టు సాధిస్తే మిగతా సబ్జెక్టులలోనూ చురుకుగా ఉంటారన్నారు. విద్యార్థులు మాహిన్, అయిమన్ మాట్లాడుతూ ఇంగ్లీషులో వ్యాకరణం, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ లను గంగయ్య సార్ చక్కగా వివరించారన్నారు. ఆంగ్లము పై పట్టు సాధించడానికి సమ్మర్ క్లాసులు తమకెంతో ఉపయోగపడ్డాయన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషలో రాణించి అభివృద్ధి బాటలో పయనించాలనే ఉద్దేశంతోనే స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు చెబుతున్నానన్నారు. విద్యార్థులు చక్కగా ఇంగ్లీషును అభ్యసిస్తు న్నారంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు రంగనాయకులు, ఖాజావలి, సంజీవరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం తాతయ్యా! మా నాన్న ప్రాణాలను కాపాడండి

### లోకేష్ మామయ్యా! మా నాన్నను బతికించండి - రితీష్ రెడ్డి అన్నా! మా నాన్నను ఆదుకోండి

### కన్నీళ్లు పెట్టుకుంటూ చేతులు జోడించి వేడుకుంటున్న భార్య, పిల్లలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం మలినేనిపట్నం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గంపల మునెయ్య ఆటో నడుపుకుంటూ కుటుంబ పోషణను చూసుకుంటూ ఉండేవాడు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొనేవాడు పార్టీపై అభిమానంతో గత 20 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ కి ఎలక్షన్లలో తన వంతు సాయంగా క్రియాశీలకంగా పనిచేసేవాడు ఇప్పుడు అతడు గత ఐదు నెలల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధి కారణంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు అతడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత ఐదు నెలల నుండి తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుంటూ వస్తున్నాడు వైద్యం చేసిన డాక్టర్లు అతడికి పూర్తిగా రెండు కిడ్నీలు పాడైపోయాయని తెలపడంతో భార్యా పిల్లలు కన్నీరు మున్నీరవుతున్నారు.కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్నటువంటి వ్యక్తికి అమాంతం అనారోగ్యం సంభవించి మంచానికే పరిమితం అవడంతో కుటుంబ సభ్యులు విలవిల లాడిపోతున్నారు అతడి దగ్గర ఉన్నటువంటి డబ్బులతో సుమారు 3 లక్షల రూపాయలు వైద్య ఖర్చులకు అయిపోయిందని ఇప్పుడు కనీసం చార్జీలకు కూడా హాస్పిటల్‌కు పోవడానికి రావడానికి డబ్బులు లేవని కుటుంబ సభ్యులు బాధప డుతున్నారు మంగళవారం **నేటి దినపత్రిక సూర్య** ఆయన ఇంటిని విజిట్ చేసి అతన్ని పలకరించగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు దాదాపు 20 సంవత్సరాల నుండి కష్టపడి పనిచేశానని ఇప్పుడు అమాంతం అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితమై ఉన్నానని కుటుంబాన్ని పోషించాలంటే చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని నాకు రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోయాయని డాక్టర్లు తెలపడంతో ఉన్నదంతా కూడా వైద్యానికి ఖర్చు చేసి హాస్పిటల్ చుట్టూ తిరిగానని ఇప్పుడు ఏమాత్రం కూడా నా దగ్గర డబ్బులు లేవని భార్యా ముగ్గురు పిల్లలతో కుటుంబ పోషణను చూసుకోవాలంటే చాలా ఇబ్బందిగా ఉందని ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ అన్న , బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి అన్నలు స్పందించి నన్ను నాకుటుంబాన్ని ఆదుకోవాలని కన్నీటి పర్యంతం అవుతూ చేతులు జోడించి వేడుకుంటున్నాడు. భార్య ముగ్గురు పిల్లలు మాట్లాడుతూ ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్నటువంటి నా భర్త ఇప్పుడు మంచానికే పరిమితం అవడంతో దిక్కు తోచని స్థితిలో ఉంటున్నామని కుటుంబం గడవడానికి కూడా చాలా కష్టంగా ఉందని తెలుపుతూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు పిల్లల మాట్లాడుతూ సీఎం తాతయ్య మా నాన్న ప్రాణాలను కాపాడండి, లోకేష్ మామయ్య మా నాన్నను బతికించండి, రితీష్ రెడ్డి అన్న మా నాన్నను ఆదుకోండి అంటూ చేతులు జోడించి కన్నీటి పర్యంతం అవుతూ వేడుకుంటున్నారు త్వరలో ఆపరేషన్ చేయించుకోవాలని డాక్టర్లు తెలపడంతో ఉన్నదంతా వైద్యానికి ఖర్చు చేశామని ఇప్పుడు మా దగ్గర డబ్బులు లేక దిక్కు తోచని స్థితిలో ఉన్నామని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి నా భర్త ప్రాణాలను కాపాడాలని అటు ప్రభుత్వాన్ని ఇటు దాతలను వేడుకుంటోంది భార్య లక్ష్మీ విజయ చిన్న వయసులోనే భర్త మంచాన బారిన పడటంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉంటున్నామని నా భర్త ప్రాణాలను కాపాడుకోవడానికి మీ వంతు సాయంగా ముందుకు వచ్చి మా కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని దాతలను చేతులు జోడించి వేడుకుంటోంది. ఎవరైనా దాతలు సాయం చేయాలంటే ఫోన్ పే నెంబర్ లకు జి మునెయ్య 8978262557, లక్ష్మీ విజయ 8179739576 ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయాన్ని అందించి మా కుటుంబానికి అండగా ఉండి నా భర్త ప్రాణాలను కాపాడండి అంటూ కన్నీటి పర్యంతం అవుతోంది

# సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### పబ్బాపురం సమీపంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ స్థలం వద్ద అధికారులతో సమావేశం



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ..లతో కలిసి.. జిల్లాలో ముఖ్యమంత్రి పాల్గొనే సికే.దిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో ఏర్పాటు చేసే బహిరంగ సభా స్థలం వద్ద జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుధ్య పనులు పక్కాగా వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిపివో రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ బదిలీ కోసం ఉపాధ్యా యులు సన్నద్ధం కావాలి

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లాలో ని ప్రభుత్వ జిల్లా పరిషత్ మున్సిపల్ కార్పొ రేషన్, మున్సిపాలిటీ యాజమాన్యంలో పనిచేయుచున్న గ్రేడ్ టు ప్రధాన ఉపాధ్యాయులు బదిలీల ప్రక్రియ రేపటి నుండి ప్రారంభం అవుతుందని, కావున తప్పనిసరిగా బదిలీ అగువారు అభ్యర్థన బదిలీ కొలువలందరూ రేపటినుండి ఆన్లైన్ నం దు బదిలీ కొరకు అప్లికేషన్‌లు పూర్తి చేయుటకును సన్నద్ధంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్ శంషుద్దీన్ ఒక ప్రకటనలో తెలియ జేశారు.

# గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం

**పారిశుధ్య వారోత్సవాలు నిర్వహిస్తున్న తొలగని పారిశుధ్యం - రోడ్లపై ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్న చెత్త కుప్పలు పారిశుధ్య పై తూతూ మంత్రంగా అవగాహన**



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని గ్రామాలలో పారిశుధ్యం పడకేసింది. దీంతో పలు గ్రామాల్లో వ్యాధులు జ్వరాలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని ప్రజల వాపోతున్నారు. అధికారులు మాత్రం ప్రభుత్వ సూచన మేరకు పారిశుధ్య వారోత్సవాలు నామమాత్రంగా నిర్వహిస్తూ ఉన్నారు. గ్రామాల్లో మాత్రం చెత్తా చెదారం, ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వేస్ట్, వ్యర్థ పదార్థాలు రోడ్లపైన ఎక్కడపడితే అక్కడ కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. పోట్లదుర్తి గ్రామంలో ప్రధాన రోడ్లపైనే ఈ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఈ చెత్త చెదారం రోడ్లపైకి వస్తూ ఉండడంతో వాహనదారులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మాలెపాడు గ్రామంలో కూడా ఈ చెత్త కుప్పలో రోడ్లపైనే ఉన్నాయి. వీటిని తొలగించకుండా అధికారులు నిమ్మక నిరత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పారిశుధ్య వారోత్సవాలు మాత్రం యధావిధిగా గ్రామాల్లో సిబ్బందితో కలిసి ర్యాలీలు నిర్వహిస్తూ ఉన్నారు. అవి ప్రజలకు అవగాహన కల్పించకపోవడం వల్ల చెత్త చెదారం పేర్కొన పోతుందని పలువురు విమర్శలు చేస్తున్నారు. సంపద కేంద్రాలు మాత్రం దిష్టి బొమ్మలాగా ఉన్నాయి. పొడి చెత్త, తడి చెత్త వేరు చేసే కేంద్రాలన్నీ నిరుపయోగ కరంగా మారినట్లు తెలుస్తోంది. ఇటీవల వరుసగా వర్షాలు కురవడంతో రోడ్ల పైన కూడా నీరు నిల్వ ఉండి ఈ వ్యర్థ పదార్థాలని అందులో కలిసిపోయి చాలా అధ్వానంగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. జ్వరాల బారిన పడకముందే పారిశుధ్య చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలు కోరుతున్నారు.

## మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించిన పుత్తా



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురంలో ఈ నెల 27,28,29 తేదీలలో నిర్వహించనున్న మహానాడు ప్రాంగణాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి మంగళవారం పరిశీలించారు. కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరితో కలిసి ప్రాంగణాన్ని దర్శించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహానాడు ఏర్పాట్లపై ఇరువురు చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ మూడు రోజులపాటు మహానాడు ప్రాంగణం వద్ద పర్యటించనుండటంతో జిల్లా అధికార యంత్రాంగం కూడా ఏర్పాట్లపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ మోకాలి సర్జరీ అనంతరం పుత్తా నరసింహారెడ్డి ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండటంతో కమలాపురం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది.

# కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం

**జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి - శాంతియుత ప్రొద్దుటూరుకు కృషి - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**





**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయమని జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి అన్నారు. కడప నగరంలో ఈనెల 27,28,29 తేదీలలో జరిగే మహానాడు కు ముందు సన్నాహకంగా నిర్వహించే నియోజకవర్గ మినీ మహానాడును మంగళవారం పట్టణంలోని వాసవీ సర్కిల్ సమీపంలోని భారత్ ఫంక్షన్ హాల్ నందు మినీ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టిడిపి అబ్జర్వర్ ప్రసాద్, మహానాడు జోనల్ ఇంచార్జ్, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి లతో పాటు జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి విచ్చేశారు. సభలో ముందుగా టిడిపి నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నవరస నటనా సార్వభౌములు పద్మ శ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావుకి భారత రత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేయగా సభ్యులు ఆమోదించారు. టిడిపి సీనియర్ నాయకులు ఈ.వి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కడపజిల్లా ఉక్కు కర్మాగారం నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రత్యక్షంగా పదివేల కుటుంబాలకు పరోక్షంగా ఇరవై వేల కుటుంబాలకు ఉపాధి కల్పించే ఉక్కు కర్మాగారంను ప్రొద్దుటూరు-జమ్మలమడుగు మధ్య సున్నపురాల్ల పల్లె గ్రామం వద్ద నిర్మించాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో మురుగు నీటి పారుదల వ్యవస్థ నిర్మాణం, మెరుగుదల చేయాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్ మాట్లాడుతూ నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టి, వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సి.ఎం. సురేష్ నాయుడు మాట్లాడుతూ . స్వర్ణ కార్మికుల కోసం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ, ఎంఎస్ఎంఈ క్లస్టర్ ఏర్పాటు చేసి కార్మికులకు అవసరమైన పనిముట్లు మరియు భవన సముదాయం ఏర్పాటు చేయాలని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రొద్దుటూరులో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు తక్షణమే క్రీడా భవనం నిర్మించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య మాట్లాడుతూ అపెరెల్ యూనిట్ వస్త్ర పరిశ్రమ లేదా దుస్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి చేనేత కుటుంబాలకు ఆర్థిక చేయూత కల్పించాలన్నారు. టిఎన్టీయుసి నాయకులు చింతకుంట కుతుబుద్దీన్ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కొరకు కార్మిక భవన నిర్మాణం చేపట్టాలన్నారు. వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నలువైపులా రోడ్ల విస్తరణ ముఖ్యంగా కొర్రపాడు రోడ్డు, మైదుకూరు రోడ్డు, హౌమెస్ పేట రోడ్డు, శ్రీ రాముల పేట రోడ్డు, గంగమ్మ దేవాలయం వీధి మరియు సుందరచార్యుల వీధిలో చేపట్టి అభివృద్ధి చేయాలన్నారు. మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం క్లస్టర్ ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పించాలన్నారు. మాజీ ఎంపీపీ రాఘవ రెడ్డి మాట్లాడుతూ కుందూ ు పెన్నా వరద కాలువను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అనంతరం జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని 1982లో స్థాపించారన్నారు. 1983లో పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట సంక్షేమానికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ శ్రమించారన్నారు. అదే బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం టిడిపి కార్యకర్తలపై అధికంగా కేసులు నమోదు చేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాటిని తొలగించేందుకు కృషి చేస్తున్నారన్నారు. టిడిపి లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు వుంటుందని, త్వరలోనే పార్టీ కమిటీలు, నామినేటెడ్ పోస్టుల ప్రకటన వుంటుందని వివరించారు. అనంతరం అనంతరం జిల్లా టిడిపి అబ్జర్వర్ ప్రసాద్ మాట్లాడుతూ మినీ మహానాడు లో ప్రొద్దుటూరు టిడిపి శ్రేణులు తెలిపిన తీర్మానాలను ముందుగానే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని, గుర్తు చేశారు. అనంతరం మహానాడు జోనల్ ఇంచార్జ్ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో మినీ మహానాడు లో ఈ తరహాలో జన సందోహం రావడం ఆనందకరమని, ఇంతకు నాలుగు రెట్లు జన సందోహం తో కడపలో జరిగే మహానాడుకు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**శాంతియుత ప్రొద్దుటూరుకు కృషి - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**

అనంతరం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ శాంతియుత ప్రొద్దుటూరుకు కృషి చేస్తున్నామన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన తొలి రోజుల్లో దుర్బర పరిస్థితులు ప్రొద్దుటూరులో వుండేవని, వాటిని క్రమబద్ధీకరించామని, తాను ఎప్పటికీ శాంతికాముకుడినే అని, నిజాయితీగానే జీవిస్తానని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరులో అభివృద్ధి కి కట్టుబడి వున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబిబుల్లా, బిసి నాయకులు బొర్రా రామాంజనేయులు, చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి , టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, తెదేపా మాజీ మండల అధ్యక్షుడు సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, కె.సి. కెనాల్ డిస్ట్రిబ్యూటరి వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రా రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, నందమూరి యువ సేవాసమితి సుదర్శన్, సుబ్బయ్య, గ్రామ సర్పంచ్లు, మాజీ గ్రామ సర్పంచ్లు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు బోగా శివకల్యాణి, కోటా శ్రీదేవి, రమా, సుబ్బమ్మ, భాగ్యమ్మ, నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీరామ భక్త బృందం ఆధ్వర్యంలో శోభాయాత్ర



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 22వ తేదీ గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీరామ భక్త బృందం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నామని బృందం సభ్యులు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీరామ భక్త బృందం ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి దర్గా బజారు, సుందరాచార్యుల వీధి, గాంధీ రోడ్డు, బొల్లవరం ఆంజనేయ స్వామి విగ్రహం, అక్కడి నుండి టిబి రోడ్డు, శివాలయం సెంటర్, మైదుకూరు రోడ్డు, రిలయన్స్ పెట్రోల్ బంకు ఆంజనేయస్వామి గుడి నుండి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అభయాంజనేయ స్వామి గుడి వరకు శోభాయాత్ర నిర్వహించబడుతుందని వివరించారు. కావున శ్రీరామ భక్తులు, హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్త బృందం సభ్యులు బాబు, శివ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.